LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## *అంధత్వ కంటి వ్యాధి ఆర్వోపికోరకు 1,00,000 అపరిణత శిశువులను నిర్వహించిన ఎల్వీపిఇఐ*

### *నివారణ, వ్యాధి నిరోధక మరియు పునరావాస సంరక్షణ అందించింది*

### *నవజాత శిశువులలో నివారించగల అంధత్వ నివారణలో ఒక పెద్ద మైలురాయి*

### *ఎల్వీపిఇఐ అట్లాస్ ఆఫ్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ అండ్ అదర్ నియోనేటల్ రెటినల్ డిజీజెస్ ప్రారంభం*

**ఫిబ్రవరి 23, గురువారం, హైదరాబాద్**: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషాలలోని తమ వ్యవస్థా కేంద్రాలన్నిటిలో రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీకోసం 1,00,000 అపరిణత శిశువులను నిర్వహించడంద్వారా నవజాత శిశువులలో నివారించగల అంధత్వాన్ని నివారించడంలో ఒక ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఆర్వోపి ఒక అంధత్వ కంటి వ్యాధి మరియు 21వ శతాబ్దపు ఉద్భవిస్తున్న మహమ్మారి. ప్రసవతేదీకంటే ముందుగా (అపరిణత) లేదా తక్కువ బరువుతో (2 కిలోలకన్నా తక్కువ) పుట్టిన శిశువులకు ఆర్వోపి వచ్చే ప్రమాదం ఉన్నది. ఈ మైలురాయిని సాధించిన గుర్తుగా ఎల్వీపిఇఐ ఒక అపూర్వమైన ప్రత్యేక అట్లాస్ 'ఎల్వీపిఇఐ అట్లాస్ ఆఫ్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ అండ్ అదర్ నియోనేటల్ రెటినల్ డీజీజెస్' ప్రారంభించింది. ఇది వైద్యులు, పరిశోధకులు, ఆరోగ్య సంరక్షణా సిబ్బంది మరియు విధాన రూపకర్తలకు ఒక ఉపయోగకరమైన మార్గదర్శిని.

భారతదేశంలో ఆర్వోపి పరీక్ష మరియు కార్యక్రమ నిర్వహణ ప్రారంభించడంలో ఎల్వీపిఇఐ అగ్రగామిగా ఉన్నది. ఇది మొట్టమొదట హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాలలో 1998లో ప్రారంభించబడి, తరువాత భువనేశ్వర్, విజయవాడ మరియు విశాఖపట్నంలోని ఎల్వీపిఇఐ తృతీయశ్రేణి కేంద్రాలకు విస్తరించబడింది. నివారణ, వ్యాధి నిరోధక మరియు పునరావాస సంరక్షణ ఇవ్వడంద్వారా దేశం మరియు పొరుగుదేశాలనుంచి 1,00,687కు పైగా శిశువులకు చికిత్సను నిర్వహించారు. ఇందులో, 64,000 శిశువులు హైదరాబాదులోని ఎల్వీపిఇఐ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో, 17,000 శిశువులు భువనేశ్వర్ ప్రాంగణంలో, 9000 మంది విజయవాడ ప్రాంగణంలో, 8000 మంది విశాఖపట్నం ప్రాంగణంలో, మరియు 9500 మంది ఎల్వీపిఇఐ గ్రామీణ ద్వితీయశ్రేణి కేంద్రాలలో సంరక్షణను అందుకున్నారు. ఆర్వోపి ఉన్నదని గుర్తించినవారిలో ఆర్వోపి క్లిష్టమైన దశల నిర్వహణకు 6685 శిశువులకు (20,362 కళ్ళు) సురక్షితంగా శస్త్రచికిత్స జరిగింది, 4559 శిశువులకు (10,273 కళ్ళు) లేజర్లు ఇవ్వబడ్డాయి, మరియు 1510 శిశువులకు (2901 కళ్ళు) ఇంజెక్షన్లు ఇచ్చారు.

"ఈ శిశువులకు వారు పాఠశాల జీవితంలో అడుగుపెట్టే సమయానికి అత్యుత్తమ సంభావనీయ దృష్టిని సాధించడానికి బృందం ప్రతి శిశువుకూ 1-4 గంటల కేంద్రీకరించిన సంరక్షణ, తదుపరి నెలలు మరియు సంవత్సరాల ఫాలో-అప్ సంరక్షణ ఇవ్వవలసి ఉంటుంది. అదనంగా, ఆర్వోపి కార్యక్రమం దేశవ్యాప్తంగా నర్సులతోసహా 350కు పైగా ఆరోగ్య

సంరక్షణా నిపుణులకు శిక్షణనివ్వడంలో, మరియు భారతదేశంలోని కంటి సంరక్షణా ఆసుపత్రులలో మొట్టమొదటిసారి నియోనేటల్ అనెస్థీసియా మరియు సంరక్షణా యూనిట్లను మరియు నియోనేటల్ పునరావాసం మరియు త్వరితంగా చొరవల కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో గణనీయంగా దోహదపడింది. కార్యక్రమంనుంచి పొందిన అవగాహన ఫలితంగా ఆర్వోపి శిశువుల మెరుగైన నిర్వహణపై ఇరవై-ఐదు వైజ్ఞానిక ప్రచురణలు మరియు రిపోర్టులు వెలువడ్డాయి," అన్నారు **డా సుభద్ర జలాలి**, నెట్వర్క్ డైరెక్టర్, న్యూబార్న్ ఐ హెల్త్ అలయన్స్ (నేహా), ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

నవజాత శిశువుల సంరక్షణ మరియు నిర్వహణలో మరొక ముఖ్యమైన మైలురాయి 'ఎల్విపిఇఐ అట్లాస్ ఆఫ్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ అండ్ అదర్ నియోనేటల్ రెటినల్ డిజీజెస్' ఆవిష్కరణ. కార్ల్ జైస్ ఇండియానుంచి ఒక విద్యా గ్రాంట్ మద్దతుపొందిన ఈ అట్లాసులో వ్యాధి వివిధ తీవ్రతల మరియు వేర్వేరు వైద్య స్థితులలోని 100 ఆర్వోపి చిత్రాలు ఉన్నాయి. "చిన్న శిశువుల ఫండస్ ఫోటోలు (కంటి లోపలిఉపరితలం – రెటీనా చిత్రాలు) తీయడం చాలా కష్టతరమైన పని. దానికి సమర్థవంతమైన సాంకేతికతతో కూడిన మృదువైన నిర్వహణ అవసరమవుతుంది. ఆర్వోపి మరియు ఇతర నియోనేటల్ కంటి వ్యాధులు మరియు వాటి నిర్వహణను మెరుగుగా అర్థంచేసుకోవడానికి వైద్యులు మరియు ఆరోగ్య సంరక్షణా నిపుణులకు ఈ అట్లాస్ ఒక మంచి సాధనం," అన్నారు **డా ఆకాష్ బెలంజె**, కన్సల్టెంట్, అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ. ఎల్విపిఇఐలోని ఆప్టోమెట్రిస్ట్ శ్రీ ఆర్ యుగంధర్ రెడ్డితో కలిసి డా బెలంజె ఈ అట్లాసుకు చిత్రాలను సంకలనం చేసారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.